అమృత్ తెలంగాణ
తెలుగు దిన పత్రిక

సంపుటి: 01 సంచిక : 232. ఎడిటర్: సింగిడి అమృత్ తెలంగాణ మంగళవారం.03.06.2025 పేజీలు:4, వెల:రూ.1.00


## బిగ్ అలర్ట్.. రాజీవ్ యువ వికాసానికి బ్రేక్..!

హైదరాబాద్ : అమృత్ తెలంగాణ: తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న రాజీవ్ యువ వికాసం పథకాన్ని పూర్తి పరిశీలన తర్వాతే అమలు చేయనున్నట్లు మంత్రుల సమావేశంలో నిర్ణయించారు. దీంతో సోమవారం ప్రారంభం కావాల్సిన ఈ స్కీం అనూహ్యంగా వాయిదా పడింది. ఆదివారం సాయంత్రం ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో క్యాబినెట్ మంత్రులతో సీఎం రేవంత్ రెడ్డి సమావేశమయ్యారు. ఈ భేటీలో రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల ఏర్పాట్లు, ఇందిరమ్మ ఇళ్ల పథకం, రెవెన్యూ సదస్సులు, వానాకాలం పంటల సన్నద్ధతతో పాటు రాజీవ్ యువ వికాసం పథకంపైనా ప్రధానంగా చర్చ సాగింది. ఈ పథకానికి అంచనాలకు మించిన దరఖాస్తులు రావడంతో, అనర్హులకూ ప్రయోజనాలు చేరే అవకాశం ఉందని పలువురు మంత్రులు అభిప్రాయపడ్డారు. నిజమైన లబ్ధిదారులకే పథకం ప్రయోజనాలు అందాలి అని వారు స్పష్టం చేశారు.

## మిస్‌వరల్డ్‌తో మై స్టాంప్ థీమ్

హైదరాబాద్ : అమృత్ తెలంగాణ:భారతీయ తపాల శాఖకు అంతర్జాతీయ గుర్తింపు లభించేలా తెలంగాణ సర్కిల్ కార్యాలయం 'మై స్టాంప్' థీమ్‌తో మిస్‌వరల్డ్ ఓపెల్ సుచతా చుంగ్‌శ్రీ ఫోటోను ముద్రించింది. ప్రపంచ వారసత్వ సంపద చార్మినార్‌తో మిస్‌వరల్డ్ ఫోటోతో ముద్రించిన ప్రత్యేక స్టాంపును హైదరాబాద్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో తెలంగాణ సర్కిల్ చీఫ్ పోస్ట్‌మాస్టర్ జనరల్ డాక్టర్ వీపీఎస్ రెడ్డి దీన్ని ఆమెకు అందచేశారు. ప్రపంచ సుందరి పోటీల్లో పాల్గొన్న మరో 19 మందికి కూడా ఇదే తరహాలో వేర్వేరు కాన్సెప్ట్‌లతో వారి ఫోటోలను ముద్రించి, ప్రత్యేక స్టాంపులుగా అందచేశారు. మై స్టాంప్ థీమ్ పట్ల వారంతా ఆశ్చర్యం, ఆనందం వ్యక్తం చేశారని తెలిపారు. తపాలాశాఖ ప్రత్యేకంగా రూపొందించిన మై స్టాంప్ థీమ్‌ను ప్రజలు ఎవరైనా వినియోగించుకోవచ్చన్నారు. హైదరాబాద్ జనరల్ పోస్టాఫీసులో రూ.300 చెల్లిస్తే, వారు కోరుకున్న చారిత్రక, వారసత్వ, కళా, సాంస్కృతిక చిత్రాలకు తమ ఫోటోలను అనుసంధానం చేసుకొని, జ్ఞాపకంగా ఉంచుకోవచ్చని తెలిపారు.

# సరిదిద్దుతున్నాం

హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: ''పాలనంటే నల్లేరు మీద నడక కాదు. గతంలోని తప్పులను సరిదిద్దుతున్నాం. రాష్ట్రాన్ని గాడిలో పెట్టాల్సిన బాధ్యత మాపై ఉంది. ప్రజల ఆకాంక్షలే మా ప్రభుత్వ ఎజెండా. 2047 నాటికి అగ్రగామి రాష్ట్రంగా తెలంగాణను నిలబెట్టాలి. జీడీపీలో 10 శాతం వాటా 3 ట్రిలియన్ల ఎకానమీ సాధించడమే మా ప్రభుత్వ లక్ష్యాలు '' అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. అందులో భాగంగా తెలంగాణ రైజింగ్ పేరుతో విజన్ డాక్యుమెంట్‌ను తీసుకొచ్చి రంగాల వారీగా విధానాలను ప్రకటిస్తున్న విషయాలను ఆయన గుర్తుచేశారు. రాష్ట్రాన్ని ఆదర్శ రాజకీయాలకు, అభివృద్ధికి మార్గదర్శకంగా నడుపుతున్నామని తెలిపారు. అలాంటి గొప్ప లక్ష్యం కోసం అందరం ఒక్కటిగా ముందుకెళ్దామని ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు. సోమవారం సికింద్రాబాద్‌లోని పరేడ్‌గ్రౌండ్స్‌లో రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించిన తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకల్లో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అంతకుముందు పరేడ్ గ్రౌండ్స్‌లోని సైనిక అమరవీరుల స్థూపం వద్ద ఆయన నివాళులర్పించారు. అక్కడున్న సందర్శకుల పుస్తకంలో ఆయన సంతకం చేశారు. వేడుకలకు హాజరైన ముఖ్యమంత్రికి సీఎస్ రామకృష్ణారావు, డీజీపీ డాక్టర్ జితేందర్ స్వాగతం పలికారు. అనంతరం సీఎం ఓపెన్ టాప్ జీప్‌లో పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. 19 మంది పోలీస్ సిబ్బందికి మెడల్ ఫర్ గ్యాలంట్రీ, ఇద్దరికి రాష్ట్రపతి మెడల్‌ను, 11 మందికి మెడల్స్‌ను అందజేశారు. తొమ్మిది మంది కవులు, కళాకారులు, పాత్రికేయ ప్రముఖులకు, వారి కుటుంబ సభ్యులకు రూ.కోటి చొప్పున నగదు పురస్కారాలను అందజేశారు. అమరవీరులకు నివాళులర్పించారు. ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా జపాన్‌లోని కితక్యూషూ సిటీ మేయర్ కజుహిసా టకేచీ హాజరయ్యారు. వేడుకల సందర్భంగా పరేడ్ గ్రౌండ్‌లో సాంస్కతిక కార్యక్రమాలను ప్రదర్శించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు, సోనియాగాంధీకి కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రం ఆవిర్భవించి పదేండ్లు గడిచినా ఆకాంక్షలు నెరవేరక ప్రజలు ఆధిపత్యాన్ని తిరస్కరించి ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకున్నారని చెప్పారు. ప్రజల ఆకాంక్షలు నెరవేర్చే క్రమంలో అప్పటికే అస్తవ్యస్తమైన ఆర్థిక వ్యవస్థ, నిర్వీర్యమైన వ్యవస్థల్లో జరిగిన తప్పులను సరిదిద్ది రాష్ట్రాన్ని గాడిన పెట్టడాన్ని బాధ్యతగా స్వీకరించినట్టు తెలిపారు. జనం ఆశలే ప్రజా ప్రభుత్వ ఎజెండాగా తెలంగాణ పునర్నిర్మాణం దిశగా ప్రయత్నిస్తూ ముందుకు కదులుతున్నామన్నారు. ప్రజల ఆలోచనే తమ ఆచరణ అని సీఎం స్పష్టం చేశారు. యూనివర్సిటీల వీసీల నియామకం, తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రక్షాళన, పోటీ పరీక్షల నిర్వహణ, విద్యా కమిషన్, వ్యవసాయ కమిషన్ ఏర్పాటు, సమాచార కమిషనర్లు, లోకాయుక్త, హెచ్ఆర్సీ సభ్యులను నియమించుకుని, వ్యవస్థలు స్వతంత్రంగా పనిచేసేలా చర్యలు తీసుకున్నామని సీఎం తెలిపారు. ''ఇందిరా మహిళా శక్తి మిషన్ పాలసీని ఆవిష్కరించుకున్నాం. మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దే లక్ష్యంతో తొలి ఏడాదిలోనే రూ.21 వేల కోట్లు సున్నా వడ్డీ రుణాలను పంపిణీ చేశాం. పాఠశాలల్లో మౌలిక సదుపాయాలను కల్పించే పనులను అమ్మ ఆదర్శ కమిటీలకు అప్పగించాం. మహిళా స్వయం సహాయక సంఘాలతో సోలార్ విద్యుత్ ప్లాంట్లను ఏర్పాటు చేయించాం. పెట్రోల్ బంకులు, పాఠశాలల నిర్వహణ, యూనిఫాంల కుట్టుపనితో పాటు మహిళా శక్తి క్యాంటీన్లను నిర్వహించేలా మహిళలను ప్రోత్సహిస్తున్నాం. తాము తయారు చేసిన ఉత్పత్తులను విక్రయించేందుకు అంతర్జాతీయ మార్కెట్‌లో మహిళా సంఘాలు పోటీ పడేలా హైటెక్ సిటీ పక్కన శిల్పారామంలో 100 ఇందిరా మహిళా శక్తి స్టాళ్లను ఏర్పాటు చేశాం. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడమే కాకుండా ఆ బస్సులకు వారిని యజమానులుగా మార్చేందుకు వీలుగా మహిళా సంఘాల ద్వారా 600 బస్సులు కొనుగోలు చేయించి.. ఆర్టీసీకి అద్దెకు ఇప్పిస్తున్నాం. ఇప్పటికే 150 బస్సులను వారికి అందజేశాం. మిగిలిన 450 బస్సులను త్వరలో అందజేస్తాం. మహాలక్ష్మి పథకం ద్వారా రూ.500కే వంట గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇండ్లు అందిస్తున్నాం%''% '' అని సీఎం తెలిపారు. రాష్ట్రంలో స్వయం సహాయక మహిళా సంఘాల సభ్యులకు క్యూఆర్ కోడ్‌తో కూడిన ప్రత్యేక కార్డులు అందజేసి, వారికి ప్రతీ సంవత్సరం ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి హెల్త్ ప్రొఫైల్ వివరాలతో పాటు పూర్తి వివరాలను ఆ కార్డులో పొందుపరచనున్నట్టు ముఖ్యమంత్రి ప్రకటించారు.

ఎనిమిది నెలల్లో 25,35,964 మంది రైతులకు రూ.20,617 కోట్లు రుణమాఫీ చేసినట్టు సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. రూ.15,333 కోట్లతో రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్, పెట్టుబడి సాయం ఎకరాకు రూ.12 వేలకు పెంపు, భూమి లేని వ్యవసాయ కూలీల కుటుంబానికి ఏడాదికి రూ.12వేలు అందిస్తున్నామని ఆయన గుర్తుచేశారు. వరి ధాన్యానికి మద్దతు ధరతో పాటు సన్న వడ్లకు రూ.500 బోనస్‌తో రైతులకుఅదనపు ఆదాయం కల్పించడంతో రాష్ట్రంలో సన్నధాన్యం దిగుబడి భారీగా పెరిగిందని సీఎం హర్షం వ్యక్తం చేశారు. దీంతో 275 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తితో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే నెంబర్ వన్‌గా నిలిచిందని వెల్లడించారు. భూ వివాదాలు లేని తెలంగాణ లక్ష్యంగా భూ భారతి-2025 చట్టాన్ని తెచ్చామనీ, భూహక్కుల రికార్డులు పక్కాగా నిర్వహించి, భూ యజమానులకు భరోసా కల్పిస్తున్నట్టు తెలిపారు. అధికారంలోకి వచ్చిన 16 నెలల్లోనే 60 వేలకుపైగా ఉద్యోగ ఖాళీలను భర్తీ చేసి, నియామక పత్రాలను అందించినట్టు సీఎం తెలిపారు. డీఎస్సీ ద్వారా 10 వేల మందికి పైగా ఉపాధ్యాయ నియామకాలతో పాటు, అంతర్జాతీయ పెట్టుబడులు రావడంతో ప్రయివేటు రంగంలో లక్ష మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించినట్టు వివరించారు. అన్ని రంగాల ఖాళీల భర్తీతో నిరుద్యోగ యువతకు భరోసా కల్పించామన్నారు. సివిల్స్ పరీక్షలకు సిద్ధమవుతున్న యువతకు ఒక్కొక్కరికి రూ.లక్ష చొప్పున ఆర్థిక సాయం, యువతకు నైపుణ్య శిక్షణ కోసం యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేశామనీ, ఒలంపిక్స్‌లో పతకాల సాధనే లక్ష్యంగా స్పోర్ట్స్ యూనివర్సిటీ నెలకొల్పబోతున్నట్టు వెల్లడించారు.





మెరుగైన విద్యావ్యవస్థ ఏర్పాటు కోసం విద్యా కమిషన్ సమగ్ర విధానాన్ని రూపొందిస్తున్నదని సీఎం తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రీ స్కూల్ విధానం తీసుకొచ్చే ఆలోచన చేస్తున్నట్టు ప్రకటించారు. ప్రభుత్వ గురుకులాలు, హాస్టల్స్‌లో డైట్ చార్జీలను 40 శాతం, కాస్మోటిక్ చార్జీలను 200 శాతం పెంచిన విషయాన్ని గుర్తుచేశారు. విద్యార్థులంతా ఒకే ప్రాంగణంలో చదువుకునేలా యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మాణంలో భాగంగా, తొలి దశలో రూ.11,600 కోట్లను వెచ్చిస్తున్నట్టు తెలిపారు. 30 ఎకరాల్లో రూ.2,700 కోట్లతో కొత్త ఉస్మానియా ఆస్పత్రి భవనాలను నిర్మిస్తున్నామనీ, ఆరోగ్యశ్రీ ద్వారా పేదలకు రూ.10 లక్షల వరకు ఉచిత వైద్యం అందిస్తున్నట్టు చెప్పారు.

కులగణనతో దేశానికి ఆదర్శంగా నిలిచామనీ, రాష్ట్ర ప్రభుత్వం కులగణన చేసిన తర్వాత కేంద్ర ప్రభుత్వం కూడా జనగణనతో పాటు కులగణన చేయనున్నట్టు ప్రకటించిందని గుర్తుచేశారు. రాష్ట్ర ప్రభుత్వం కులగణన ద్వారా బీసీలు 50.36 శాతమని తేల్చినట్టు తెలిపారు. బీసీ రిజర్వేషన్లను 42 శాతం పెంచాలని నిర్ణయించినట్టు చెప్పారు. ఇప్పటికే శాసనసభ, శాసనమండలిలో బిల్లు ఆమోదం పొందిన విషయాన్ని గుర్తుచేశారు. ఎస్సీ వర్గీకరణపై ఇచ్చిన మాట నిలబెట్టుకున్నామనీ, మూడు గ్రూపులుగా విభజించి చట్టబద్ధత కల్పించినట్టు తెలిపారు. ఇండ్లు లేని నిరుపేదల కోసం నియోజకవర్గానికి 3,500 ఇండ్ల చొప్పున మంజూరు చేసి, రూ.22,500 కోట్లతో 4.50 లక్షల ఇండ్లను నిర్మించబోతున్నామన్నారు. మే 20 నాటికి 5,364 మంది లబ్దిదారులకు 53.64 కోట్లను నేరుగా వారి ఖాతాల్లో జమ చేసినట్టు సీఎం తెలిపారు. పేదలకు సన్న బియ్యం పంపిణీతో విప్లవాత్మకమైన మార్పు తెచ్చినట్టు చెప్పారు.

దావోస్, సింగపూర్, జపాన్ లాంటి దేశాల్లో పర్యటించి రూ.3 లక్షల కోట్లకుపైగా పెట్టుబడులకు ఒప్పందాలు కుదుర్చుకున్నామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. ఐటీ దిగ్గజాలైన గూగుల్, మైక్రోసాఫ్ట్, హెచ్.సీ.ఎల్, కాగ్నిజెంట్ వంటి పెద్ద పెద్ద కంపెనీలు హైదరాబాద్‌లో తమ సంస్థలను విస్తరిస్తున్నాయన్నారు. మూసీ నదికి పూర్వ వైభవం తెచ్చేందుకు మూసీ పునరుజ్జీవనం ప్రాజెక్టును చేపడుతున్నామనీ, బాపూఘాట్‌ను అంతర్జాతీయ స్థాయిలో గాంధీ సరోవర్‌గా తీర్చిదిద్దాలని నిర్ణయించినట్టు తెలిపారు. 30 వేల ఎకరాల్లో ఫ్యూచర్ సిటీని అభివృద్ధి చేసేందుకు వీలుగా ఫ్యూచర్ సిటీ డెవలప్మెంట్ అథారిటీని ఏర్పాటు చేసినట్టు సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు. మామునూరు విమానాశ్రయం పునరుద్ధరణకు అన్ని అనుమతులు సాధించామనీ, హైదరాబాద్ నగర అభివద్ధి లక్ష్యంగా దాదాపు రూ.18 వేల కోట్లతో రీజనల్ రింగ్ రోడ్డు నిర్మాణాన్ని చేపట్టినట్టు తెలిపారు.

రూ.24వేల కోట్లతో మెట్రో రైలు రెండో దశ విస్తరణ ప్రాజెక్టును చేపట్టబోతున్నట్టు ముఖ్యమంత్రి ప్రకటించారు. శాంతిభద్రతల పరిరక్షణకు పోలీస్ శాఖను మరింత పటిష్టపరిచామని, డ్రగ్స్‌పై ఉక్కు పాదం మోపేందుకు చర్యలు తీసుకున్నామని అన్నారు. ఇండియా జస్టిస్ రిపోర్ట్-2025 ప్రకారం దేశంలోనే తెలంగాణ పోలీస్ నెంబర్ వన్‌గా నిలిచిందనీ, హైదరాబాద్ నార్కోటిక్ ఎన్‌ఫోర్స్ మెంట్ విభాగానికి దుబారులో అంతర్జాతీయ అవార్డు లభించిందని ముఖ్యమంత్రి సంతోషం వ్యక్తం చేశారు. భారత్ సమ్మిట్ కార్యక్రమంతో హైదరాబాద్‌ను అంతర్జాతీయ వేదికగా మార్చినట్టు సీఎం తెలిపారు. 72వ మిస్ వరల్డ్ పోటీల్లో పాల్గొనేందుకు వచ్చిన పోటీదారులు రాష్ట్రంలో చారిత్రక, పర్యాటక ప్రదేశాలను సందర్శించి ప్రపంచ నలుదిశగా చాటారని చెప్పారు.

# ఎవరితోనూ పొత్తుండదు




హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: బీఆర్ఎస్‌కు ఏ పార్టీతోనూ పొత్తుండబోదని బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు స్పష్టం చేశారు. రాబోయే ఎన్నికల్లో తమ పార్టీ ఒంటరిగానే పోటీ చేస్తుందని ఆయన వెల్లడించారు. రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా సోమవారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో నిర్వహించిన వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ ఇప్పటికిప్పుడు శాసనసభకు ఎన్నికలు జరిగితే బీఆర్ఎస్ వంద సీట్లతో అధికారంలోకి వస్తుందని వ్యాఖ్యానించారు. కేసీఆర్ కచ్చితంగా మళ్లీ సీఎం అవుతారని ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని మహిళలకు వడ్డీలేని రుణాల కింద రూ.21 వేల కోట్లను పంపిణీ చేసినట్టు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెబుతున్నారనీ, అలా చేసినట్టు నిరూపిస్తే తాను ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానంటూ సవాల్ విసిరారు. తెలంగాణకు అన్యాయం చేసే విధంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం బనకచర్ల ప్రాజెక్టును తలపెట్టిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సుప్రీంకోర్టుకు వెళ్లయినా సరే.. దాని నిర్మాణాన్ని అడ్డుకుని తీరతామని హెచ్చరించారు. రాష్ట్రంలోని బీజేపీ ఎంపీలకు నిజంగా తెలంగాణ పట్ల చిత్తశుద్ధి ఉంటే కేంద్రంపై ఒత్తిడి తేవటం ద్వారా బనకచర్ల నిర్మాణాన్ని నిలుపుదల చేయించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో అధికార కాంగ్రెస్ తమ పార్టీ కార్యకర్తలను వేధిస్తోందని వాపోయారు. ఇలాంటి చర్యలను మానుకోకపోతే ఇప్పుడు వేధిస్తున్న వాళ్ల పేర్లను 'రెడ్ బుక్'లో రాసుకుంటామని హెచ్చరించారు. రాబోయేది తమ ప్రభుత్వమేననీ, అందువల్ల పోలీసు, ఇతర అధికారులు జాగ్రత్తగా ఉండాలని హితవు పలికారు. రాష్ట్రంలో అందాల పోటీలను నిర్వహించటం ద్వారా రేవంత్ సర్కార్ తెలంగాణ గౌరవాన్ని మంటగలిపిందని విమర్శించారు. సీఎం రేవంత్‌కు సన్నిహితంగా ఉండే ఒక ఎంపీ, ఒక కార్పొరేషన్ చైర్మెన్ మిస్ ఇంగ్లాండ్ మిల్లీ మ్యాగీతో అసభ్యకరంగా ప్రవర్తించారనే వార్తలొస్తున్నాయని హరీశ్‌రావు వ్యాఖ్యానించారు. వారిపై కాంగ్రెస్ పార్టీ పరంగా, ప్రభుత్వ పరంగా ఎలాంటి చర్యలు తీసుకుంటుందని ప్రశ్నించారు. సంబంధిత సీసీ ఫుటేజీని వెంటనే పరిశీలించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వివిధ అంశాలపై కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచే సమీక్షలు నిర్వహిస్తున్నారని గుర్తు చేశారు. ఆయన సచివాలయంలోనే ఆ రివ్యూలు చేయొచ్చుగదా? అని ప్రశ్నించారు. సెక్రెటేరియట్‌కు అంబేద్కర్ పేరు పెట్టినందుకే అక్కడికి రావటం లేదా? అని నిలదీశారు.

# తెలంగాణ భవన్‌లో ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు




హైదరాబాద్: అమృత్ తెలంగాణ: బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యాలయం తెలంగాణ భవన్‌లో రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. హరీశ్ రావుతో కలిసి మండలిలో విపక్ష నేత ఎమ్మెల్సీ మధుసూదనాచారి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అంతకుముందు పార్టీ కార్యలయ ఆవరణలో ఉన్న తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పోలవరం-బనకచర్లపై కేంద్రానికి ఏపీ ప్రతిపాదన




న్యూఢిల్లీ :అమృత్ తెలంగాణ: పోలవరం-బనకచర్ల ప్రాజెక్టుపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం కేంద్రం ముందు ప్రతిపాదనలు ఉంచింది. సోమవారం ఢిల్లీలో బనకచర్ల ప్రాజెక్టుపై కీలక సమావేశం జరిగింది. ఈ సమావేశంలో కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ కార్యదర్శి అజయ్ సేత్‌కు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక శాఖ కార్యదర్శి పియూష్ కుమార్, నీటిపారుదల శాఖ సలహాదారు వెంకటేశ్వరరావు, ఇతర అధికారులు ప్రజంటేషన్ ఇచ్చారు. పోలవరం నుంచి బనకచర్లకు నీటి తరలింపు ప్రాజెక్టుపై అధికారులు కేంద్ర ఆర్థిక శాఖకు పూర్తి వివరాలను అందించారు. రూ.81 వేల కోట్లతో ప్రాజెక్టను రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించింది. ఈ ప్రాజెక్టుతో రైతులకు, ప్రజలకు కలిగే ప్రయోజనాలపై ప్రజంటేషన్ ద్వారా అధికారులు వివరించారు. గత నెల జరిగిన భేటీల్లో ఈ ప్రాజెక్ట ప్రతిపాదనలను ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వివరించారు. సీఎం ప్రతిపాదనపై పూర్తి వివరాలు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కేంద్ర ఆర్థిక శాఖ కోరింది. దీంతో ప్రాజెక్టు సమగ్ర వివరాలను అధికారులు కేంద్ర ఆర్థిక శాఖకు వివరించారు. ప్రాజెక్టు వల్ల కలిగే ప్రయోజనాలు, నీటి పంపిణీ విధానం, భూసేకరణ, ప్రజలకు వచ్చే లాభ నష్టాలపై ఏపీ ప్రభుత్వం వివరాలను అందించింది. భవిష్యత్తులో పోలవరం-బనకచర్ల ప్రాజెక్టు స్వీయ ఆర్థిక ప్రాజెక్టుగా ఉంటుందని అధికారులు వివరించారు. తెలంగాణ లేవనెత్తుతున్న అభ్యంతరా లపై కూడా ప్రజంటేషన్‌లో సమాధానం ఇచ్చినట్లు తెలిసింది. సముద్రంలోకి వృధాగా పోతున్న సుమారు రెండు వేల టీఎంసీల నీటిని వినియోగించుకునే అవకాశం ఉందని ఇప్పటికే ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ఈ ప్రాజెక్టు వల్ల ఎగువ ఉన్న తెలంగాణకు కూడా ఉపయోగమే తప్ప, ఆ రాష్ట్ర నీటిని తామేమీ తీసుకోవడం లేదని చంద్రబాబు పేర్కొన్నారు.

# 11న కాళేశ్వరం కమిషన్ విచారణకు కేసీఆర్




హైదరాబాద్ : అమృత్ తెలంగాణ: కాళేశ్వరం న్యాయ కమిషన్ విచారణను దీటుగా ఎదుర్కోవాలని మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు నిర్ణయించుకున్నారు. అందుకు సన్నద్ధమవుతున్నారు. న్యాయ కమిషన్ చైర్మెన్ పీసీ ఘోష్ ఈనెల 5న విచారణకు హాజరుకావాలంటూ వారం రోజుల క్రితమే కేసీఆర్‌కు నోటీసులు జారీ చేశారు. దీనికి ఆయన అదనపు సమయం కావాలనీ, వచ్చే11వ తేదీన వస్తానని చేసిన విజ్ఞప్తికి కమిషన్ అంగీకరించింది. ఈ నేపథ్యంలోనే కేసీఆర్ ఇప్పటికే పలుమార్లు పార్టీ నాయకులతో అంతర్గతంగా మంతనాలు జరిపారు. ప్రధానంగా కాళేశ్వరం నిర్మాణ సమయంలో నీటిపారుదల శాఖ మంత్రిగా ఉన్న అల్లుడు తన్నీరు హరీశ్‌రావు, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, కుమారుడైన కే.తారకరామారవుతోనూ ఓ దఫా చర్చించారు. అలాగే న్యాయవాదులు, ఇతర నీటిపారుదలరంగ నిపుణులతో ఎర్రవల్లి ఫామ్‌హౌజ్‌లో చర్చలు సాగుతున్నట్టు సమాచారం. కాళేశ్వరం ప్రాజెక్టును చేపట్టిన నాటి నుంచి నిర్మాణం పూర్తయ్యేవరకు మాజీ సీఎం కేసీఆర్ కనుసన్నల్లో జరిగిన విషయం విదితమే. ఇప్పుడదే ఆయనకు తలనొప్పిగా మారే అవకాశాలు కనిపిస్తున్నాయి. ప్రాజెక్టు ప్రాంతం, డిజైన్లు, సాంకేతిక అంశాలు, నిర్మాణం, నిధులు తదితర విషయాల్లో ఇంజినీర్ల సలహాలు, సూచనలు కాకుండా తాను అనుకుందే ఆచరణలో చేసి చూపించారనే ఆరోపణలు, విమర్శలు వెల్లువెత్తిన విషయమూ తెలిసిందే. అయితే కాళేశ్వరంలోని మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల నిర్మాణ ప్రాంతాల్లో భూసారపరీక్షలు చేయకుండా నిర్మించారనీ, సమగ్ర ప్రాజెక్టు నివేదిక(డీపీఆర్)లో నిర్ణయించిన విధంగా కాకుండా మరో చోట బ్యారేజీలను నిర్మించారని విజిలెన్స్ కమిషన్ తేల్చింది. నీళ్లున్న చోట్ల కాకుండా మరో చోట ప్రాజెక్టును ప్రతిపాదించారనేది ఇంకో ఆరోపణ. వీటన్నింటిపై ఇప్పటికే పీసీ ఘోష్ విచారణ జరిపింది. ఉన్నతాధికారులు, ఇంజినీర్లు, ఇతర నిపుణులతో మాట్లాడింది. ఎవిడెన్స్ కింద అఫిడవిట్లు తీసుకుంది. కాళేశ్వరం ఫైళ్లన్నింటిని తెప్పించుకుని అధ్యయనం చేసింది. విచారణ దాదాపు పూర్తికావచ్చింది. ప్రజాప్రతినిధులను మాత్రం విచారించాల్సిన అవసరం లేదని తొలుత భావించిన కమిషన్, ఆనక వారికీ నోటీసులు ఇచ్చింది. జూన్ 30 నాటికి విచారణను పూర్తిచేసి ప్రభుత్వానికి నివేదిక అందించాలనే సంకల్పంతో కమిషన్ పనిచేస్తున్నది. ఈ తరుణంలో రాష్ట్రంలో రాజకీయాలు వేడెక్కాయి. ఈనెల 11న కేసీఆర్ కమిషన్ ముందుకు రానున్న నేపథ్యంలో ఆయన ప్రాజెక్టుపై అవగాహన చేసుకునే ప్రయత్నంలో ఉన్నారు. బీఆర్ఎస్ సర్కారు కాళేశ్వరం ప్రాజెక్టు ఉద్దేశం, లక్ష్యం, ఇతర అంశాలను కమిషన్ దృష్టికి తేవాలని భావిస్తున్నారు. డిజైన్లు, సాంకేతిక అంశాలు, భూసార పరీక్షలు తదితర విషయాలు నీటిపారుదల శాఖకు సంబంధించినవిగా చెప్పే అవకాశాలు ఉన్నాయని బీఆర్ఎస్ వర్గాలు చెబుతున్నాయి. కాగా కేసీఆర్‌కు ముందే మాజీ మంత్రి హరీశ్‌రావు కమిషన్ ఎదుటకు రానున్నారు.

# మిస్‌వరల్డ్-2025 విజేతలకుగవర్నర్ తేనీటి విందు

హైదరాబాద్ : అమృత్ తెలంగాణ: రాజ్‌భవన్‌లో మిస్‌వరల్డ్-2025 పోటీల విజేతలకు అభినందన కార్యక్రమం సోమవారం చేపట్టారు. విజేతలకు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ తేనీటి విందు ఇచ్చారు. మిస్ వరల్డ్ ఓపల్ సుచాతా చుయాంగ్ శ్రీ(థాయిలాండ్), ఆఫ్రికా కాంటినెంటల్ విజేత ఈథియోపియా హస్సెట్ దేరేజే, యూరప్ కాంటినెంటల్ విజేత మజ క్లాజ్డా (పోలాండ్), అమెరికన్- కరీబియన్ కాంటినెంటల్ విజేత ఆరెల్లా జోఅచ్చిమ్ (మార్టినిక్) తదితరులు పాల్గొన్నారు. వారిని గిరిజన సాంప్రదాయ నృత్యాలతో ఆహ్వానించారు. గిరిజనులు తయారుచేసిన అటవీ ఆకులతో రూపొందించిన స్వాగత వేదిక వద్ద విజేతలు ఫొటో షూట్‌లో పాల్గొన్నారు. సీఎం రేవంత్‌రెడ్డితో కలిసి గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ విజేతలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు జూపల్లి కృష్ణారావు, పొన్నం ప్రభాకర్, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, డీజీపీ జితేందర్, పలువురు సీనియర్ ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు పాల్గొన్నారు.

# ఎందరో త్యాగాల ఫలితంగా తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావం : ఎమ్మెల్యే పవర్ రామరావ్ పటేల్

నిర్మల్ జిల్లా బైంసా జూన్ 2 అమృత్ తెలంగాణ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం బలిదానాలు జరిగాయని, అమరవీరుల త్యాగాల ఫలితంగా స్వరాష్ట్రం సిద్ధించిందని ఎమ్మెల్యే పవర్ రామరావ్ పటేల్ అన్నారు. సోమవారం రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాలను పురస్కరించుకొని బైంసా ఏరియా ఆసుపత్రిలో జాతీయ జెండాను ఆవిష్కరించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. అమరవీరుల ఆశయాలను నెరవేర్చాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉందన్నారు. తెలంగాణ ఏర్పాటులో బిజెపి పాత్ర అమోఘం అన్నారు. పార్లమెంటులో ప్రతిపక్ష నేత గా ఉన్న సుష్మ స్వరాజ్ చిన్నమ్మ పాత్ర వహించి, తెలంగాణ ఏర్పాటు లో కీలక పాత్ర పోషించిందన్నారు. రాష్ట్ర సాధనలో ప్రొఫెసర్ జయశంకర్, కొండా లక్ష్మణ్ బాపూజీ తో పాటు ఎందరో మహనీయులు పోరాటం చేశారన్నారు.

బైంసా ఏరియా ఆసుపత్రికి పది లక్షల విలువ చేసే బెడ్ల పంపిణీ

తన మిత్రుని సహకారంతో ఎమ్మెల్యే పవర్ రామరావ్ పటేల్ బైంసా ఏరియా ఆసుపత్రికి పది లక్షల రూపాయల విలువగల ఐసి యు బెడ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఏరియా ఆసుపత్రిని ప్రైవేటుకు దీటుగా కార్పొరేట్ ఆసుపత్రిగా తీర్చిదిద్దతామన్నారు. త్వరలోనే ప్రపంచ బ్యాంకు నిధులు ఐదు కోట్ల రూపాయలతో ఆసుపత్రిని అభివృద్ధి పరుస్తామన్నారు. ఒకప్పుడు పదిమంది డాక్టర్లు ఉండేవారని, తన హయాంలో 30 మంది డాక్టర్లు విధులు నిర్వహిస్తున్నారని చెప్పారు. కార్యక్రమాల్లో బైంసా ఏరియా ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ కాశీనాథ్, తో పాటు మాజీ మున్సిపల్ చైర్మన్ బి గంగాధర్ తో పాటు నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



బైంసా ఏరియా ఆస్పత్రిలో నిర్వహించిన రాష్ట్ర అవతరణ దినోత్సవం లో పాల్గొన్న ఎమ్మెల్యే

# తెలంగాణ ఉద్యమకారులకు న్యాయం చెయ్యాలి

## తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం డిమాండ్




తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నిర్మల్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ రామకృష్ణ గౌడ్ మాట్లాడుతున్న దృశ్యం

నిర్మల్ జిల్లా బైంసా జూన్ 2 అమృత్ తెలంగాణ నిర్మల్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ ముష్కం రామకృష్ణ గౌడ్ ఆధ్వర్యంలో ఉద్యమకారులు మాట్లాడుతూ... వేల మంది విద్యార్థుల ప్రాణ త్యాగమే నేటి తెలంగాణ రాష్ట్రం, కానీ గత 12 ఏళ్లుగా ఉద్యమ కారుల కుటుంబాలకు చేసింది ఏమి లేదు.., కేవల పది కేజీల పూలు జల్లి నివాళు లర్పించి, చేతులు దులుపుకుంటున్నారు. ఒక్కప్పుడు నిధులు, నీళ్లు, నియామకాల కోసం.., మాత్రమే కాదు.. పరాయి పాలన నుంచి విముక్తి కోసం పోరాటం చేశామని అన్నారు. కానీ నేడు స్వ రాష్ట్రంలో సొంత పాలకులపై హక్కులు సాధించుకునేందుకు అడుక్కునే పరిస్థితి దాపురించిందనీ ఆవేదన వ్యక్తం చేశారు. పిల్లలను పోగొట్టుకున్న తల్లుల ఘోష గత ప్రభుత్వానికి వినిపించలేదు.., వాళ్ళ ఉ షూరు తగిలి ఆ ప్రభుత్వం నామ రూపాలు లేకుండా పోయిందని అన్నారు. తెలంగాణ ఇచ్చిన వారని ఉద్యమకారుల ఆవేదన అర్థం చేసుకుంటారని.., ప్రభుత్వాన్ని మార్చుకుంటే , ఎన్నికల ముందు మేనిఫెస్టోలో ఉద్యమకారులకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చడంలో మీనవేషాలు లెక్క పెడుతున్నారని అన్నారు.. తెలంగాణలో దోచుక్కున డబ్బు విదేశాల్లో ఎక్కడ దాచుకుంటున్నారో ప్రజలు గమనిస్తూనే ఉన్నారని, గత పాలకులు అలా చేస్తే.., ప్రస్తుత పాల కులు అందాల పోటీల పేరుతో వేల కోట్ల రూపాయలు ఎవరి పాలు చేస్తున్నారో సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. ఒక్క సంవత్సరం లోగా ఉద్యమకారులను ఆదుకుంటారని గత సంవత్సరం ఇచ్చిన మాట పై ఆశపడ్డాం..,, కానీ మా ఆశలు అడియాశలు చేస్తున్నారని డాక్టర్ ముష్కం రామకృష్ణ గౌడ్ అన్నారు. అధికారంలోకి వచ్చి 18 నెలలు గడుస్తున్నా.., ఎన్నడూ కూడా ఉద్యమ కారుల గురించి ఆలోచన చేసిన పాపాన పోలేదని, వాళ్ళ కుటుంబాలను పలకరించిన పాపాన పోలేదని ఆరోపించారు. గొప్పలు చెప్పుకోవడానికి పరిమిత మవుతున్నారేతప్పా.., మా ఆవేదన అర్థం చేసుకోవడం లేదని ఉమ్మడి జిల్లా చైర్మన్ కొట్టే శేఖర్ అగ్రంహం వ్యక్తం చేశారు. ఎప్పుడూ మాట్లాడినా 6 గ్యారెంటీల గురించే తప్పా.. ఉద్యమకారుల గురించి వాళ్ళ నోటి నుంచి ఒక్క మాట కూడా రాలేదని అన్నారు. ఎంత సిగ్గు చేటు.. ఉద్యమకారులకు ఇచ్చిన హామీలపై ఇప్పటికైనా ఒక ప్రకటన చేయక పోతే మరో ఉద్యమానికి నాంది పలుకుతామని జిల్లా కార్యదర్శి చాకేటి లస్మన్న ల హెచ్చరించారు. ఉద్యమాలు మాకు కొత్త కాదని, అమరవీరుల సాక్షిగా శభధం చేశారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో లో ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని రాష్ట్ర ఉపాధ్యక్షులు పాకాల రా0చందర్ అన్నారు . ఈ కార్యక్రమంలో పుండలిక్ రావు, సాయినాథ్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం.



బైంసా పట్టణంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే విట్టల్ రెడ్డి,

నిర్మల్ జిల్లా బైంసా జూన్ 2 అమృత్ తెలంగాణ బైంసా పట్టణ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమం లో ముధోల్ మాజీ ఎమ్మెల్యే జి. విఠల్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎండీ ఫరూక్ అహ్మద్, మాజీ ఏఎంసీ చైర్మన్ మురళి గౌడ్, ఏఎంసీ డైరెక్టర్ లు దత్తు రామ్ పటిల్,దేవిధస్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సిరాజోద్దీన్,, చోండి రాజేశ్వర్, ఏంఎస్ యుఐ యూత్ ప్రెసిడెంట్ అంజాత్ శైర్,బోసి కిషన్, ఏక్బాల్ అహ్మద్, మజీద్ చౌదరి, రసూల్ కురేషి, సోమాజి మరియు తదితరులు ఉన్నారు.

# శుభకార్యంలో పాల్గొన్న బోరంచు శ్రీకాంత్ రెడ్డి



అమృత్ తెలంగాణ న్యూస్ : మంచిర్యాలలోని పద్మనాయక ఫంక్షన్ హాల్ లో ఆదివారం జరిగిన టిపిసిసి ప్రధాన కార్యదర్శి చిట్ల సత్యనారాయణ కుమారుడు సృజన్ – ప్రసన్న ల రిసెప్షన్ కి మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు, డిసిసిబి చైర్మన్ అడ్డి భోజారెడ్డి, మాజీ ఎమ్మెల్సీ పురాణం సతీష్, మాజీ టిటిడి బోర్డు మెంబర్ వైసీపీ నాయకులు అనిల్ బీకలిసి హాజరై నూతన వధూవరులను ఆశిర్వదించిన తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి వారివెంట సీనియర్ నాయకులూ నవీన్ రెడ్డి, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు మల్లేష్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మల్లెపూల సత్యనారాయణ, చంద్రశేఖర్, సమ్ము, అఫ్సర్, రహీం ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుంచి గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు, తాసిల్దార్ శ్రీకాంత్

నర్సాపూర్ జి జూన్ 2 అమృత తెలంగాణ నర్సాపూర్ జి మండలంలోని తాసిల్దార్ కార్యాలయంలో సోమవారం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి కి సంబంధించిన రెవెన్యూ సదస్సుల పై సమీక్ష సమావేశం నిర్వహించారు తాసిల్దార్ శ్రీకాంత్ మాట్లాడుతూ నేటి నుండి జూన్ 20 వరకు గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తామని మండలంలో రెండు టీంలు ఏర్పాటు చేయడం జరిగిందని ఒక టీంకు తాసిల్దార్ మరొక టీంకు డిప్యూటీ తాసిల్దార్ నేతృత్వం వహిస్తారని సూచించారు మండలంలోని ఆయా గ్రామాల్లో రెవెన్యూ సదస్సులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు సదస్సుకు వచ్చే ముందు తమ యొక్క భూమి కి సంబంధించిన పత్రాలను వెంట తీసుకురావాలని తెలిపారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ నయాబ్, ఆర్ఐలు కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు



రెవెన్యూ సదస్సుల పై అవగాహన కార్యక్రమంలో తాసిల్దార్ శ్రీకాంత్

# తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకల్లో పాల్గొన్న షబ్బీర్ అలీ



షబ్బీర్ అలీ సన్మానిస్తున్న బోరంచు శ్రీకాంత్ రెడ్డి



నివాళులు అర్పిస్తున్న బోరంచు శ్రీకాంత్ రెడ్డి

అమృత్ తెలంగాణ అదిలాబాద్ న్యూస్ : ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో ముఖ్య అతిథిగా ప్రభుత్వ ప్రధాన సలహాదారు ముహమ్మద్ షబ్బీర్ అలీ పాల్గొన్నారు. జిల్లా కేంద్రానికి చేరుకున్న ఆయనకు స్థానిక పెన్ గంగ భవన్ లో పోలీసులు గౌరవ వందనం సమర్పించారు. అనంతరం జిల్లా కేంద్రంలోని అమరవీరుల స్థూపం వద్ద నివాళులు అర్పించడం జరిగింది. పక్కనే ఉన్న తెలంగాణ ఉద్యమ కర్త ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం పోలీస్ పరేడ్ మైదానంలో నిర్వహించిన ఆవిర్భావ వేడుకల్లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు.ఆ తర్వాత తెలంగాణ రాష్ట్ర గీతాన్ని ఆలపించి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదిలాబాద్ జిల్లాలో చేసిన అభివృద్ధి సంక్షేమంపై సందేశాన్నిజిల్లా ప్రజలకు అందజేశారు. అనంతరం కలెక్టర్ కాన్ఫరెన్స్ లో అధికారులతో, ప్రజా ప్రతినిధులతో సమావేశం నిర్వహించి అభివృద్ధిపై చర్చించారు. కార్యక్రమంలో ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్, జిల్లా కలెక్టర్ రాజర్షి షా, జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్, DFO ప్రశాంత్ బాజీరావు పాటిల్, జిల్లా ఉన్నతధికారులు, డిసిసిబి చైర్మన్ అడ్డి భోజారెడ్డి, ఆదిలాబాద్, బోథ్ నియోజకవర్గాల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ లు కంది శ్రీనివాస్ రెడ్డి, ఆడే గజేందర్, తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి ఇతర ప్రజాప్రతినిధులు తదితరులు షబ్బీర్ అలీ గారి వెంట కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అటు జిల్లా కేంద్రానికి విచ్చేసిన ప్రభుత్వ ప్రధాన సలహాదారు షబ్బీర్ అలీ గారిని తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సన్మానించడం జరిగింది.

# పెళ్లిరోజు సందర్భంగా ఫుడ్ బ్యాంక్ బైంసా ఆధ్వర్యంలో నిరుపేదలకు అన్నదానం





నిరుపేదలకు అన్నదానం చేస్తున్న అమ్మ నాన్న ఫౌండేషన్ చైర్మన్

నిర్మల్ జిల్లా లోకేశ్వరంజూన్ రెండో అమృత్ తెలంగాణ లోకేశ్వరం మండల కేంద్రానికి చెందిన లక్కంపెల్లి సుప్రియ శ్రీనివాస్ రావ్ 24వ పెళ్లి రోజు సందర్భంగా వారు వృదా కర్చు చేయకుండా ఫుడ్ బ్యాంక్ బైంసా ఆధ్వర్యంలో నిరుపేదలకు అభాగ్యులకు అన్నదానం చేయమని అమ్మ నాన్న ఫౌండేషన్ వ్యవస్థాపకులు యం.ఆంజనేయులుకు ఆర్థిక సహాయం చేయడంతో.వారిఆర్థిక సహాయంతో దేగాం చుట్టు ప్రక్కల ఇటుక బట్టిలలోని కార్మికులకు బైంసా చుట్టు ప్రక్కల గల నిరుపేదలకు అభాగ్యులకు దాదాపు 70 మందికి అన్నదానం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఫుడ్ బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు

# ఉచితభోజన కార్యక్రమం విజయవంతం..

నవాబు పేట:అమృత్ తెలంగాణ: ఆదివారం నవాబుపేట మండల కేంద్రానికి సంత కొరకు అంగడి చుట్టుముట్టు గ్రామాల నుండి, తండాల నుండి దాదాపు 70 గ్రామాల నుండి వచ్చే ప్రజల కొరకు జెకె ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత భోజనం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జేకే ట్రస్ట్ చైర్మన్ నర్సింహ చారి మాట్లాడుతూ.. ఈ కార్యక్రమం విజయవంతంగా ముగిసిందని అన్నారు. అదే విధంగా ఉదయం 6:30 గంటలకు ఫతేపూర్ కాకర్లపాడు మైసమ్మ దేవత ఆలయం దగ్గర వానర సమూహామునకు కోతులకు పండ్లు ఆహారముగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు సుధాకర్ చారి, పుట్టి అంజయ్య, నిరంజన్, శాంతయ్య, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.







# నాణ్యమైన విత్తనం...రైతన్నకు నేస్తం...... ఎమ్మెల్యే రామారావు పటేల్..

నిర్మల్ జిల్లా భైంసా జూన్ 2 అమృత్ తెలంగాణ బైంసా పట్టణంలోని తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయ అనుబంధ వ్యవసాయ పరిశోధన కేంద్రాలు ఎంతో ప్రతిష్టాత్మకంగా రూపొందించిన నాణ్యమైన విత్తనం.. రైతన్నకు నేస్తంలి కార్యక్రమంలో భాగంగా రైతులకు వరి, పెసర విత్తనాలను ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్, చే లబ్ధిదారులకు అందజేయడం జరిగింది. క్షేత్రస్థాయిలో నాణ్యమైన విత్తనాలు అందించి రైతన్నకు నేస్తంగా నిలవడం కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఆనందరావు పటేల్ వ్యవసాయ శాస్త్రవేత్తలు అధికారులు పాల్గొన్నారు



# ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

## జిల్లా అన్ని రంగాల్లో అభివృద్ధి సంక్షేమ పథకాలలో ముందుకు దుసుకువెళుతుంది.


## జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మహ్మద్ షబ్బీర్ అలీ.

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ఆవరణలో సోమవారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మహ్మద్ షబ్బీర్ అలీ హాజరై ముందుగా ఎన్టీఆర్ చౌక్ లోని అమరవీరుల స్థూపం, జయశంకర్ స్టాచు వద్ద నివాళులర్పించి అనంతరం కలెక్టరేట్ ఆవరణ లో అమరవీరుల స్థూపం వద్ద నివాళులర్పించి, జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లాలో అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు, సాధించిన ప్రగతి గురించి తన ప్రసంగం ద్వారా వివరించారు. ఈ వేడుకల్లో జిల్లా కలెక్టర్ రాజర్షి షా, జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్, అదనపు కలెక్టర్ శ్యామలా దేవి, శాసన సభ్యులు పాయల్ శంకర్, అటవీ శాఖ అధికారి ప్రశాంత్ బాజీరావ్ పాటిల్, మార్కెట్ చైర్మన్ వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పలువురు రైతులకు నాణ్యమైన విత్తనాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మాట్లాడుతూ అమరవీరుల త్యాగాల పునాదులపై, పోరాడి సాధించుకున్న తెలంగాణ నేడు అన్ని రంగాలలో అభివృద్ధి దిశగా ముందుకు సాగుతున్నదని అన్నారు. రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల స్ఫూర్తితో తెలంగాణ ప్రగతిలో అన్ని వర్గాల ప్రజలు మమేకం కావాలని పిలుపునిచ్చారు. సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలో రాష్ట్రం అన్ని




రంగాల్లో పురోగతి సాధిస్తుందని ఆయన పేర్కొన్నారు. నర్నూర్ అస్పిరేషనల్ బ్లాక్ లో అత్యుత్తమ సేవలు అందించిన వివిధ శాఖల అధికారులకు ప్రశంస పత్రాలు అందజేశారు.

# కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు.



అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి : సోమవారం ఉదయం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో భాగంగా జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పాల్గొని మొదట పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం జాతీయ జెండాను ఎగురవేశారు. విద్యార్థులకు మిఠాయిలు పంచి, బహుమతులను అందజేశారు. రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల్లో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్



కుమార్, అధికారులు, కలెక్టర్ క్యాంపు కార్యాలయ ఉద్యోగులు, సిబ్బంది, విద్యార్థులు, ఉపాధ్యాయులు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారాని కై ప్రజా ఫిర్యాదుల రోజు నిర్వహణ.

## బాధితుల ఫిర్యాదులను స్వీకరించి, అధికారులకు ఫోన్ ద్వారా సూచనలు.

## సోమవారం పోలీసు ముఖ్య కార్యాలయం నందు గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహణ.

## 15 ఫిర్యాదుల స్వీకరణ, పరిష్కారానికి సిబ్బందికి వెంటనే ఆదేశాలు జారీ.

## జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్.

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ ఆదిలాబాద్ జిల్లా ప్రజలు మరియు సుదూర ప్రాంతాల వారు జిల్లా కేంద్రంలోని పోలీస్ ముఖ్య కార్యాలయంలో సమస్యల పరిష్కారానికి జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ గారిని సంప్రదించడం జరిగింది. ప్రతి సోమవారం ఆదిలాబాద్ పోలీస్ ముఖ్య కార్యాలయం నందు గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ సందర్భంగా పోలీసు ముఖ్య అధికారిని కలవడానికి వచ్చిన బాధితుల ఫిర్యాదులను జిల్లా ఎస్పీ స్వయంగా నేరుగా విని సంబంధిత పోలీస్ అధికారులకు ఫోన్ ద్వారా ఆదేశాలిచ్చి త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. బాధితుల సమస్యలను పరిష్కరించినప్పుడు, సత్వర న్యాయం చేసినప్పుడు పోలీసు వ్యవస్థ పై మరింత నమ్మకం పెరుగుతుందని సూచించారు. ఎలాంటి సందర్భంలోనైనా జిల్లా పోలీసు యంత్రాంగం ప్రజల సేవలకై అందుబాటులో ఉంటూ విధులను నిర్వర్తిస్తుందని సూచించారు. అందిన ఫిర్యాదులలో భూ సమస్యలు, నకిలీ దస్త్రావేజులతో రిజిస్ట్రేషన్ల సమస్యలు, కుటుంబ కలహాలు, భార్యాభర్తల సమస్యలు, పోలీస్ స్టేషన్లో కేసుల పురోగతి, తదితర అంశాలు స్వీకరించబడినవి వాటితో పాటు సివిల్ తగాదాలు తదితర విషయాలలో చట్ట



ప్రకారం నడుచుకోవాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సీసీ కొండ రాజు, ప్రజా ఫిర్యాదుల విభాగం అధికారిని జైస్వాల్ కవిత సిబ్బంది పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం..

జన్నారం : అమృత్ తెలంగాణ: జన్నారం మండల కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాలలో చదువుకున్న 2007-2008 బ్యాచ్కు చెందిన పదవ తరగతి విద్యార్థుల అపూర్వ సమ్మేళనం ఘనంగా జరిగింది. చిన్ననాటి స్నేహితులు ఒకే వేదికపై చేరి యోగక్షేమాలు తెలుసుకున్నారు. తమ అనుభవాలను పంచుకుంటూ.. ఆనాటి జ్ఞాపకాలను, తీపి గుర్తులను నెమరు వేసుకున్నారు. ఈ సందర్భంగా మిత్రులు అలనాడు చేసిన చిలిపి చేష్టలను గుర్తు చేసుకుంటూ ఆనందోత్సాహాల్లో మునిగిపోయి. ఆటాపాటలతో సందడి చేశారు. అనంతరం అప్పటి గురువులను పూలమాలలు, శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమానికి



ముఖ్యఅతిథులుగా హాజరైన పూర్వ గురువులు మాట్లాడుతూ.. పూర్వ ఉపాధ్యాయులు, విద్యార్థులు అందరం ఒకే చోట కలుసుకోవడం ఎంతో సంతోషకరమని అన్నారు. అనంతరం విద్యార్థులు అందరూ కలిసి సహపంక్తి భోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జయ, విజయలక్ష్మి, లక్ష్మీ ,సుధారాణి, సునీత ,కవిత కుమారి, అంజలి లు పాల్గొన్నారు.

# కేసీఆర్ తోనే తెలంగాణ ఏర్పాటు..

సిరిసిల్ల :అమృత్ తెలంగాణ: బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ నాయకత్వంలోఎన్నో పోరాటాల ఫలితంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య అన్నారు. సోమవారం బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మొదటగా స్థానిక తెలంగాణ తల్లి విగ్రహం వద్ద నాయకులు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన జాతీయ జెండాను పట్టణాధ్యక్షుడు జిందం చక్రపాణి ఆవిష్కరించారు. అనంతరం తెలంగాణ భవన్ లో జాతీయ జెండాను బీఆర్ఎస్ జెండాను జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య ఆవిష్కరిం చగా, ఎమ్మెల్యే కేటీఆర్ క్యాంపు కార్యాలయంలో నాఫ్స్కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్



రావు జాతీయ జెండా ఎగరవేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేసీఆర్ పోరాటంతోనే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందన్నారు. ఆయన నేతృత్వంలో తెలంగాణ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని, దేశంలోనే అగ్రగామిగా నిలిచిందన్నారు. రాబోవు రోజుల్లో కేసీఆర్ పాలన కోసం ప్రజలు ఎదురు చూస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి గూడూరి ప్రవీణ్, వేములవాడ నియోజకవర్గ ఇంచార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు, మాజీ ఎమ్మెల్యే ఉచ్చిడి మోహన్రెడ్డి, మాజీ జడ్పీ చైర్పర్సన్ న్యాలకొండ అరుణ, జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ ఆకునూరి శంకరయ్య, మున్సిపల్ మాజీ చైర్మన్ జిందం కళ, ఆయా మండలాల ఫ్యాక్స్ చైర్మన్లు, మాజీ జడ్పిటిసిలు, ఎంపిపిలు, మాజీ కౌన్సిలర్లు, తదితర నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు.

## జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన తెలంగాణ రాష్ట్ర ఫైనాన్ కమిషన్ చైర్మెన్ సిరిసిల్ల రాజయ్య.

అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో సోమవారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర ఫైనాన్ కమిషన్ చైర్మెన్ సిరిసిల్ల రాజయ్య పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, ఎస్పీ జానకి షర్మిల పూలమొక్కలు అందించి ఘన స్వాగతం పలికారు ఈ సందర్భంగా చెర్మన్ పోలీసులు గౌరవ స్వీకరించారు. అనంతరం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఫైనాన్ కమిషన్ చైర్మెన్ మాట్లాడుతూ, సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల అమలులో నిర్మల్ జిల్లా ముందంజలో పయనిస్తూ అందరికీ ఆదర్శంగా నిలుస్తుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించి నేటితో పదకొండేళ్లునిండాయని, ఈవిశిష్టసందర్భంలో వేడుకలకు విచ్చేసిన జిల్లాప్రజలకు హృదయపూర్వక శుభాభినందనలు తెలిపేరు, ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే క్రమంలో మహాలక్ష్మి పథకం, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతుభరోసా, కొత్తరేషన్ కార్డుల మంజూరు, ఇందిరమ్మ ఇండ్లపథకం వంటి పథకాల ద్వారా అర్హులైన లబ్దిదారులకు ప్రభుత్వం సహాయాన్ని అందిస్తోందని జిల్లా ప్రగతిని వివరించారు. అనంతరం ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల సాంస్కృతిక నృత్యాలను ప్రదర్శించి అలరించారు. ఆతర్వాత విద్యారులకు బహుమతులను అందజేశారు. అలాగే వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ప్రొఫెసర్ జయశంకర్ యూనివర్సిటీ సహకరంతో రైతులకు విత్తన ఉత్పత్తి కొరకు నాణ్యమైన ఫౌండేషన్ విత్తనాలను ఉచితంగా అందజేశారు నిర్మల్ జిల్లాలో మాదకద్రవ్యాల నిర్మూలనకు సంబంధించిన పోస్టర్లను చైర్మెన్, జిల్లా కలెక్టర్, ఎస్పీ అధికారులు ఆవిష్కరించారు. అనంతరం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా కేకు కత్తిరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మీడియా సమావేశంలో మాట్లాడుతూ, నిర్మల్ జిల్లాను మాదకద్రవ్యాల రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు పటిష్టమైన చర్యలుచేపడుతున్నామని తెలిపారు. జిల్లాను మాదక ద్రవ్యాల రహిత జిల్లాగా తీర్చిదిద్దే కార్యక్రమంలో భాగంగా పట్టణ,




గ్రామీణ ప్రాంతాలలో జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ ఆద్వర్యంలో తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులతో కళాజాత ప్రదర్శనల ద్వారా మాదక ద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలు, వయోవృద్ధుల సంక్షేమ చట్టాలు, ఎస్సి, ఎస్టి అట్రాసిటి, బాలల చట్టాలపై విస్తృత అవగాహనా కార్యక్రమాలు చేపడుతున్నామని వివరించారు. జిల్లా ఎస్పీ జానకి షర్మిల మాట్లాడుతూ, మాదక ద్రవ్యాల నిర్మూలనకు పోలీస్ శాఖ ద్వారా పటిష్ట చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. యువత డ్రగ్స్ కు దూరంగా ఉండేలా కళాశాలలు, విద్యాసంస్థలలో అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని వివరించారు. జిల్లాలో ఇప్పటివరకు తనిఖీల వివరాలను వెల్లడించారు. ఈ వేడుకల్లో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, పుర ప్రముఖులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు, తదితరులు, పాల్గొన్నారు.

# ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు..

తంగళ్ళపల్లి : అమృత్ తెలంగాణ: తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు తంగళ్ళపల్లి మండలంలో ఘనంగా జరిగాయి. సోమవారం రాష్ట్ర అవతరణ దినోత్సవ సందర్భంగా మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ప్రత్యేక అధికారి ఆర్డిఓ వెంకటేశ్వర్లు, స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్సై రామ్మోహన్, తాసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ జయంత్ కుమార్ లు జాతీయ జెండాను ఎగరవేశారు. మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షులు జలగం ప్రవీణ్ కుమార్, టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షులు



గజబింక రాజన్న, బిజెపి కార్యాలయంలో మండల అధ్యక్షులు శ్రీధర్ రావు, మండల కేంద్రంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలతో పాటు మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు జాతీయ జెండాను ఎగరవేశారు.

# ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

ముధోల్ :అమృత్ తెలంగాణ: మండల కేంద్రమైన ముధోల్ తోపాటు మండలంలోని ఆయా గ్రామాల్లో సోమవారం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా జాతీయపతకం ఎగురవేశారు. మిఠాయిలు పంచి ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు ,తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ కె.శ్రీలత ,మండలభివృద్ధి కార్యాలయంలో ఎంపిడిఓ శివకుమార్,,మండల విద్యా వనరుల కార్యాలయంలో ఎంఇఓ రమణ రెడ్డి, ముధోల్ గ్రామపంచాయతీ కార్యాలయంలో ఇఓ అన్వర్, ఐసిడిఎస్ కార్యాలయంలో సిడిపిఓ సరోజిని,పంచాయతీ రాజ్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ అబుల్, వ్యవసాయ పరిశోధనా స్థానం లో ప్రధాన శాస్త్రవేత్త డా.ఇ. నర్సయ్య,పిఎసిఎస్ కార్యాలయంలో చైర్మన్ వెంకటేష్ గౌడ్ ,పోలీస్ స్టేషన్ లో సిఐమల్లేష్ తో పాటు ప్రభుత్వ కార్యాలయాల్లో సంబంధిత అధికారులు, గ్రామపంచాయతీ లో కార్యదర్శ లు జాతీయ పతాకాన్ని ఎగురవేసి వేడుకలను అంగరంగ వైభవంగా జరుపుకున్నారు ,అలాగే ప్రభుత్వ పాఠశాల లో ప్రదానోపాధ్యాయులు,మండలకేంద్రంలో బీఆర్ యస్అధ్యక్షుడు బి.గంగాధర్



పార్టీ జెండా,జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమంలో నాయకులు అధికారులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# బాసర ఆలయం అభివృద్ధి చేయాలని మంత్రికి వినతి

ముధోల్ : అమృత్ తెలంగాణ: హైదరాబాదులోని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖను ఆమె స్వగృహంలో బాసర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మమ్మాయి రమేష్ ఆదివారం కలిసి బాసర దేవస్థానం అభివృద్ధికి నిధులు కేటాయించాలని కోరారు. మంత్రి నిసన్మానించి బాసర సరస్వతి ప్రసాదంను అందజేశారు. ఆనంతరం ప్రసిద్ధ పుణ్యక్షేత్రం అయిన బాసర ఆలయ మాస్టర్ ప్లాన్ ను త్వరలో ఆమోదింప చేసి పనులను వేగవంతం చేయాలని ఆయన కోరారు. అలాగే రాబోయే ఆషాఢమాసం సందర్భంగా బాసర లో మహా కాళి అమ్మవారి వద్ద రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా బోనాల ఉత్సవ ఏర్పాట్ల ను ప్రతి సంవత్సరం నిర్వహించాలని కోరారు . మంత్రి సానుకూలంగా స్పందించి , రెండు ,మూడు రోజుల్లో మహాకాళి అమ్మవారి బోనాలను అధికారికంగా నిర్వహించడానికి రాష్ట్ర ప్రభుత్వం తరపున జీవో జారీ చేస్తామని తెలిపారని ఆయన చెప్పారు. అతి త్వరలో అమ్మవారి ఆలయ అభివృద్ధిపై బాసర లోనే ఇన్చార్జి మంత్రి సీతక్కతో కలిసి సమీక్ష సమావేశాన్ని నిర్వహిస్తామని మంత్రి తెలియజేశారని ఆయన పేర్కొన్నారు.

# మరమగ్గాల క్లస్టర్ ఏర్పాటుకు నేతన్నల ఎదురుచూపులు

సిరిసిల్ల :అమృత్ తెలంగాణ: రాష్ట్రంలో మరమగ్గాల వస్త్రోత్పత్తి పరిశ్రమలు రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రథమ స్థానం. ఇక్కడి పరిశ్రమలో ఉత్పత్తి అవుతున్న వస్త్రం జాతీయ అంతర్జాతీయ మార్కెట్ లో పోటీ పడలేక పోతుంది. దీనికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహకారం అవసరం. సిరిసిల్లలో సిపిసిడిఎస్( సమగ్ర పవర్ లూమ్ క్లస్టర్ డెవలప్మెంట్ స్కీం) కింద మెగా పవర్ లూమ్ క్లస్టర్ ఏర్పాటు 9 ఏళ్లుగా జరుగుతున్న ప్రయత్నాలు కొలిక్కి రావడం లేదు. గత అప్పటి మంత్రి కే తారక రామారావు కేంద్ర జౌళి శాఖ అప్పటి మంత్రి స్మృతి ఇరానీని కలిసి అనేకసార్లు విజ్ఞప్తి చేశారు. అయినా ఫలితం లేదు. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఇటీవల సిరిసిల్లలో పవర్ లూమ్ క్లస్టర్ ఏర్పాటు చేయాలని సంబంధిత కేంద్ర మంత్రికి వినతి పత్రం అందజేశారు. కేంద్ర ప్రభుత్వం స్పందించడం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి.

రాష్ట్రవ్యాప్తంగా 40 వేల మరమగ్గాలు ఉండగా వాటిలో 29 వేలు రాజన్న సిరిసిల్ల జిల్లాలోనే ఉన్నాయి. వీటిపై గతంలో రోజుకు13.20 లక్షల మీటర్ల పాలిస్టర్,6.60 లక్షల మీటర్ల కాటన్ వస్త్రోత్పత్తి జరుగుతుంది. జిల్లా కేంద్రంలో 80 శాతం మంది వస్త్రోత్పత్తి పరిశ్రమలు ప్రత్యక్షంగా పరోక్షంగా ఉపాధి పొందుతున్నారు. దేశవ్యాప్తంగా వస్త్రోత్పత్తి రంగంలో వస్తున్న ఆధునికతను ఇక్కడి పరిశ్రమ వర్గాలు అందిపుచ్చుకోలేక పోతున్నాయని విమర్శలు వినిపిస్తున్నాయి. స్థానికంగా మరమగ్గాల ఆధునికీకరణ, నైపుణ్యం, మౌలిక వసతుల కొరత అధికంగా ఉంది. ఈ సమస్యలతో దేశంలోని మిగతా ప్రాంతాల్లోని మరమగ్గాల పరిశ్రమతో ఇక్కడి పరిశ్రమ పోటీ పడలేక పోతుంది. ఫలితంగా జిల్లాలో ఉత్పత్తి అవుతున్న వస్త్రం జాతీయ అంతర్జాతీయ స్థాయి మార్కెట్లలో గుర్తింపునకు నోచుకోవడం లేదు.

# అరాచక పాలనకు ప్రజలు చరమగీతం పాడారు..



సిరిసిల్ల :అమృత్ తెలంగాణ: 16 మాసాల క్రితం జరిగిన ఎన్నికల్లో ప్రజలు ప్రజాపాలనకు అవకాశం ఇచ్చారని, గత పదేళ్ల అరాచక పాలన సాగడంతో ప్రజలు చరమగీతం పాడారని, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోనీ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూగతంలో పిసిసి అధ్యక్షులుగా రేవంత్ రెడ్డి చెప్పిన ప్రతి మాటను అమలు చేస్తూ ముందుకు పోతున్నామని,గత ప్రభుత్వం ఇచ్చిన పథకాలను కూడా రద్దు చేయకుండా వాటిని కొనసాగిస్తూ నూతన పథకాలను అమలు చేస్తున్నామని,గత ప్రభుత్వంలో ఉన్న ఆ నలుగురు కాస్త ఇప్పుడు ఇద్దరు అయ్యారు..ఎన్నికలకు ముందు చెప్పినట్లుగా ప్రజా సంక్షేమ పథకాలు అమలు చేస్తూ ముందుకు పోతున్నాం..మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,500 సిలిండర్,10 లక్షల అరోగ్య శ్రీ,ఇందిరమ్మ ఇల్లు, సన్నం బియ్యం పంపిణీ వంటి అనేక సంక్షేమ పథకాలను ప్రజలకు అందజేస్తున్నం..నేతన్నలు గత ప్రభుత్వం పెట్టిన 200 కోట్ల బకాయిలు ఇవ్వడం జరిగిందన్నారు.మన ప్రాంతంలో పడవు పడ్డా ప్రాజెక్టులను నేడు తిరిగి పనులు ప్రారంభం చేసుకున్నాం..ప్రజా ప్రభుత్వంలో వేములవాడ ప్రాంతంలో 200 కోట్ల తో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కాంప్లెక్స్ మంజూరు చేయడం జరిగింది..రాష్ట్రంలో అభివృద్ధి ,సంక్షేమం రెండు జోడెద్దుల పరిగెడుతుంది..తెలంగాణ ఉద్యమకారుల ఆకాంక్షలకు అనుగుణంగా నీళ్లు, నిధులు, నియామకాల ఆకాంక్షలను నెరవేరుస్తూ ప్రజా ప్రభుత్వం ముందుకు పోతుంది..నిరుద్యోగులకు ప్రభుత్వ0 ఏర్పడినప్పటి నుండి ఇప్పటి వరకూ 65 వేల కి పైగా ఉద్యోగాలు భర్తీ చేసి నిరుద్యోగ యువతకు ఆకాంక్షలకు అనుగుణంగా వారి ఆశయాలను నెరవేరుస్తుంది..ముఖ్యమంత్రి రేవంత్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా ఉందని ఆయన పేర్కొన్నారు.

# పోలీస్ బెటాలియన్ లో రాష్ట్ర అవతరణ వేడుకలు



సిరిసిల్ల :అమృత్ తెలంగాణ: రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని 17వ పోలీస్ బెటాలియన్ లో సోమవారం బెటాలియన్ కమాండెంట్ సురేష్ జాతీయ జెండాను ఎగురవేసి తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా బెటాలియన్ కమాండెంట్ సురేష్ మాట్లాడుతూ తెలంగాణ ప్రజలు కన్న కలలు సాకారం అయిన రోజు అని, ఎంతో మంది తెలంగాణ అమరవీరుల త్యాగఫలంతో, ఉద్యమకారుల పోరాటంతో 2014 జూన్ 2న తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించింది. నీళ్ల, నిధులు, నియమాకాల నినాదంతో దేశంలో 29వ రాష్ట్రంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడింది. 1969లో తొలిదశ ఉద్యమం తీవ్రస్థాయికి చేరింది. ఓయూలో విద్యార్థుల పోరాటం, కొందరు ఉద్యమకారుల మరణంతో ఉద్యమం ఉవ్వెత్తున పైకి లేచింది. తర్వాత మరుగునపడిపోయింది. ప్రొఫెసర్ జయశంకర్ సార్ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు గురించి గొంతెత్తి నినాదించారు. జయశంకర్, కొండ లక్ష్మణ్ బాపూజీలాంటి మహా వ్యక్తులు తెలంగాణ రాష్ట్రం కోసం కృషి చేశారని వారి కృషి ఫలితంగా తెలంగాణా రాష్ట్రం ఏర్పడిందని పేర్కొన్నారు.ఈ సందర్భంగా విధులలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన సిబ్బందికి ప్రశంసాపత్రాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ప్రమీల, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# సిరిసిల్లలో ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు



సిరిసిల్ల : తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను వైభవంగా నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను జిల్లా పోలీస్ భవన్ సమీపంలోని పరేడ్ గ్రౌండ్ లో సోమవారం నిర్వహించగా, ముఖ్యఅతిథిగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ హాజరయ్యారు. ముందుగా సిరిసిల్లలోని పాత బస్ స్టాండ్ సమీపంలోని తెలంగాణ అమరవీరుల స్తూపం వద్ద ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ మహేష్ బి గితే తదితరులతో కలిసి నివాళులర్పించారు. అనంతరం పరేడ్ గ్రౌండ్లో జాతీయ జెండాను ఆవిష్కరించి పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా తన సందేశాన్ని వినిపించారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. జిల్లాలోని 110 స్వశక్తి సంఘాలకు 102 కోట్ల 45 లక్షల బ్యాంక్ లింకేజీ రుణాలను పంపిణీ చేశారు. ప్రొఫెసర్ జయ శంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆద్వర్యంలో ప్రతి గ్రామానికి నాణ్యమైన విధానం - రైతన్నకు నేస్తం( యథా బీజం - తథా సస్యం) పేరిట వానాకాలం 2025లో నాణ్యమైన వితనాలను పలువురు రైతులకు అందజేశారు. టీ ప్రైడ్ పథకం కింద 42 మంది ఎస్సీ, ఎస్టీ లబ్దిదారులకు 1 కోటి 85 లక్షల సబ్సిడీ మంజూరు పత్రాలు పంపిణీ చేశారు.


రవాణా శాఖ, ఆర్టీసీ ఆద్వర్యంలో శకటాలను ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఆయా శాఖల ఆద్వర్యంలో అందించే సేవలు, పథకాలపై వివరించారు. అనంతరం ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ

తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించి నేటితో 11 ఏండ్లు పూర్తయిన సందర్భంగా రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాభి నందనలు. స్వరాష్ట్ర సాధన పోరాటంలో అసువులు బాసిన అమర వీరులందరికీ ఘనంగా నివాళులు అర్పిస్తున్నాను. ఎందరో అమరవీరుల త్యాగాల పునాదుల మీద ఏర్పడిన తెలంగాణ రాష్ట్రం ఈ రోజు అన్ని రంగాల్లో దశ దిశలా వెలుగులు విరజిమ్ముతుంది. దేశంలో అందరి దృష్టిని ఆకర్షిస్తున్నందుకు గర్వపడుతున్నాము. ప్రజా ప్రయోజనాలే ధ్యేయంగా, పారదర్శకత, జవాబుదారితనంతో రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం పాలన కొనసాగిస్తుందని అన్నారు.అభివృద్ధి,సంక్షేమం సమపాళ్లలో రంగరించి జోడు గుర్రాల తరహాలో సుపరిపాలనా రథాన్ని పరుగులు పెట్టించడంలో సఫలీకృతమవుతున్నామని, ప్రజా ప్రభుత్వం ద్వారా జిల్లాలో పలు సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తున్నామని ఆయన అన్నారు.

నేతన్నకు భరోసా సిరిసిల్లలోని నేతన్నలకు చేతి నిండా పనితో భరోసా కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటూ ముందుకు వెళ్తుంది. ఇందులో భాగంగా రాష్ట్రంలోని 64 లక్షలకు పైగా ఉన్న ఎస్ హెచ్ జీ సభ్యులకు ఏడాదికి ఉచితంగా రెండు ఏకరూప చీరల కోసం 4 కోట్ల 30 లక్షల మీటర్ల వస్త్ర ఉత్పత్తి ఆర్డర్ సిరిసిల్ల మరమగ్గాలకు కేటాయించడం జరిగినది. దీని ద్వారా జిల్లాలోని మరమగ్గాల ఆసాములు, కార్మికులు, అనుబంధ కార్మికులకు 8 నుంచి 10 నెలల వరకు ఉపాధి దొరుకుతుంది. సమగ్ర శిక్ష, వివిధ శాఖలకు 2025-26కు అవసరమైన స్కూల్ యూనిఫారం ఆర్డర్ల ను మరమగ్గాల మ్యాక్స్ సంఘాలకు 103 లక్షల మీటర్ల వస్త్ర ఉత్పత్తి ఆర్డర్ ను కేటాయించడం జరిగినది. నేతన్న పొదుపు పథకం కింద జిల్లాలోని 212 చేనేత, అనుబంధ కార్మికులు నమోదు చేయడం జరిగినది. మరమగ్గాల ఆసాములు, కార్మికులకు లబ్ది చేకూర్చేలా రాష్ట్ర ప్రభుత్వం వేములవాడలో రూ. 50 కోట్ల కార్పస్ ఫండ్ తో గౌరవ ముఖ్యమంత్రితో యారన్ డిపోను ఏర్పాటు చేసి విజయవంతంగా నిర్వహించడం జరుగుతుంది. 4 వేల 111 మంది మరమగ్గాల కార్మికులకు 10% యారన్ సబ్సిడీ కింద రూ. 6 కోట్ల 91 లక్షలను విడుదల చేయడం జరిగినది. రాజన్న ఆలయ అభివృద్ధికి శ్రీకారం. రాజన్న భక్తులకు సులువైన దర్శనం.. వసతి కల్పించేందుకు భారీగా నిధులు మంజూరు చేసి, శృంగేరి పీఠాధిపతులు, వాస్తు ఇతర పండితులు, వేములవాడ వాసులు, ప్రముఖుల సూచనలు, సలహాల మేరకు వేములవాడ ఆలయ విస్తరణ పనులకు కార్యాచరణ సిద్ధం చేస్తున్నది. వేములవాడ రాజన్న ఆలయ అభివృద్ధికి 2024-25 బడ్జెట్లో రూ. 50 కోట్లు, 2025-26 బడ్జెట్ లో రూ. 100 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం కేటాయించడం జరిగింది. ఆలయ అభివృద్ధి పనులకు గౌరవ సీఎం, ఇతర మంత్రులు భూమి పూజ చేశారు. విస్తరణ పనులకు శ్రీకారం చుట్టాము. రూ. 35 కోట్ల 25 లక్షల అంచనాలతో అన్నదాన సత్రం నిర్మాణానికి భూమి పూజ చేశాము. శ్రీ బద్దిపోచమ్మ ఆలయ విస్తరణ పనులు శరవేగంగా కొనసాగు తున్నాయి. గోశాలలో కోడెలను సంరక్షించేందుకు అన్ని వసతులతో గోశాలలను ఆధునీకరించడం జరుగుతుందని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ వివరించారు.కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, సిరిసిల్ల మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ స్వరూప, వేములవాడ సిరిసిల్ల ఆర్డీవోలు రాధాబాయి, వెంకటేశ్వర్లు, అడిషనల్ ఎస్పీ చంద్రయ్య, డిఎస్పి చంద్రశేఖర్ రెడ్డి,సిరిసిల్ల తహసిల్దార్ మహేష్ కుమార్ మున్సిపల్ కమిషనర్లు వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అమృత్ తెలంగాణ సినిమా వార్తలు

# టాప్ తీసేస్తూ ఫొటోకు ఫోజులిచ్చిన పాయల్



పాయల్ రాజ్ పుత్.. ఈ పేరు వింటే చాలు కుర్రకారు గుండెల్లో హీటు పడుతుంది. ఆర్ఎక్స్ 100 చిత్రంతో తెలుగు సినీ ప్రేక్షకుల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్న ఈ ముద్దుగుమ్మ.. ఆ తర్వాత కూడా పలు సినిమాల్లో నటించి మెప్పించింది. కానీ అనుకున్న స్థాయిలో హిట్టు కొట్టలేకపోయింది. 2017లో పంజాబీ చిత్రం చన్నా మెరెయాతో సినీ రంగంలో అడుగుపెట్టిన ఈ హాట్ బ్యూటీ సోషల్ మీడియా వేదికల్లో చాలా యాక్టివ్ గా ఉంటుంది. ఎప్పటికప్పుడు తన సినిమాలకు సంబంధించిన విషయాలతో పాటు తన హాట్ హాట్ ఫొటోలను నెట్టింట పెడుతుంటుంది. తాజాగా ఇన్ స్టా వేదికగా ఓ ఫొటో షేర్ చేసింది. అందులో పాయల్ రాజ్ పుత్.. తన టాప్ ను విప్పేస్తూ పొటోకు ఫోజులు ఇచ్చింది. అందులో వైట్ కలర్ నెట్టెడ్ టాప్ ఉండగా.. లోపల బ్రా ఉంది. జీన్స్ విత్ బ్రాలో తన ఎద అందాలను పైకెత్తి మరీ చూపిస్తోందీ క్యూట్ బ్యూటీ. సైడ్ లుక్ లో గట్టిగా నవ్వుతూ తల పైకెత్తి... టాప్ విప్పేస్తూ... అందాలు ఆరబోసింది. ఈ ఫొటో చూసిన అభిమానులు పెద్ద ఎత్తున కామెంట్లు చేస్తున్నారు. ఫొటో షేర్ చేసిన అరగంట లోపే వేలల్లో లైకులు వందల్లో కామెంట్లు వచ్చాయి. పాయల్ రాజ్ పుత్ కు ఒక్క ఇన్ స్టాలోనే 4.1 మిలియన్ల ఫాలోవర్లు ఉన్నారు. ఇప్పటి వరకు ఈ హాట్ బ్యూటీ 2 వేల 570 పోస్టులను షేర్ చేసింది.

# డబుల్ హ్యాట్రిక్ ఒక్క అడుగు దూరంలో నాని!



దీంతో నాని నిర్మాతగా డబుల్ హ్యాట్రిక్ నమోదు చేయడానికి ఒక్క అడుగు దూరంలో ఉన్నాడు. నిర్మాతగా నేచురల్ స్టార్ నాని సక్సెస్ గురించి చెప్పాల్సిన పనిలేదు. వాల్ పోస్టర్ సంస్థ ను స్థాపించినప్పటి నుంచి నేటి వరకూ ఒక్క ఫ్లాప్ కూడా చూడలేదు. తొలిసారి డీఫర్ దోపిడి సినిమాకు నాని నిర్మాణ రంగంలోకి అడుగు పెట్టాడు. ఆ సినిమాకు సమర్పకుడిగా వ్యవహరించాడు. ఆ సినిమా మంచి విజయం సాధించింది. అటుపై ఐదేళ్ల గ్యాప్ అనంతరం వాల్ పోస్టర్ పై అ చిత్రాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్మించాడు కంటెంట్ బేస్డ్ చిత్రానికి మంచి పేరొచ్చింది. కమర్శియల్ గా భారీ లాభాలు తీసుకురాలేదని గానీ నిర్మాతగా మాత్రం నానికి ఎనలేని గుర్తింపును తీసుకొచ్చింది. అదే సినిమాతో ప్రశాంత్ వర్మ అనే ట్యాలెంట్ కుర్రాడు బయటకు రాగలిగాడు. అటుపై హిట్ ది ఫస్ట్ కేసు అంటే బ్లాక్ బస్టర్ అందుకు న్నాడు. వాల్ పోస్టర్ సంస్తకు ఈ సినిమా మంచి లాభాలు తెచ్చి పెట్టింది. దీంతో ఆ ప్రాంచైజీని కొనసాగించి ఓ బ్రాండ్ లా మార్చేసాడు. మూడేళ్ల క్రితం రిలీజ్ అయిన హిట్ ది సెకెండ్ కేస్ కూడా మంచి విజయం సాధించడంతో భారీ లాభా లొచ్చాయి. ఇటీవల రిలీజ్ అయిన కోర్టు కూడా భారీ విజయం సాధించింది. వాల్ పోస్టర్ సంస్థలో ఇదే భారీ వసూళ్లు సాధించిన తొలి చిత్రంగా రికార్డు కూడా సృష్టించింది. ప్రస్తుతం నాని హిట్ థర్డ్ కేసు లో హీరోగా నటిస్తూనే నిర్మాతగానూ పని చేస్తున్నాడు. దీంతో నాని నిర్మాతగా డబుల్ హ్యాట్రిక్ నమోదు చేయడానికి ఒక్క అడుగు దూరంలో ఉన్నాడు. హిట్ ది థర్డ్ కేస్ కూడా విజయం సాధిస్తే నిర్మాతగా నాని ఖాతాలో డబుల్ హ్యాట్రిక్ నమోదవుతుంది. హీరోగా సక్సెస్ ఫుల్ కెరీర్ ని చూస్తోన్న నాని ఖాతాలో ఇదో కొత్త రికార్డు అవుతుంది. మీడియం రేంజ్ హీరోల్లో ఇలాంటి అటెంప్ట్ లు ఎవరూ చేయలేదు. స్టార్ హీరోల్లో కూడా ఇలా సక్సెస్ అయింది ఎవరూ లేరు. ఆ రకంగా నేచురల్ స్టార్ ఈ సినిమాల మధ్యలోనే మీట్ క్యూట్ సిరీస్ ను కూడా నిర్మించాడు. అయితే అది ఓటీటీ రిలీజ్ గానే పరిగణించాలి.

# సగం వయసు హీరోయిన్‌తో.. భుజం తడుముకున్న హీరో!



సికందర్ స్టార్లు సల్మాన్- రష్మిక జంట మధ్య వయసు తేడా గురించి చాలా చర్చ సాగుతోంది. సికందర్ స్టార్లు సల్మాన్- రష్మిక జంట మధ్య వయసు తేడా గురించి చాలా చర్చ సాగుతోంది. సల్మాన్ వయసు 59 సంవత్సరాలు.. రష్మిక వయసు 28 సంవత్సరాలు.. సగం కంటే ఎక్కువ వయసు తేడా ఉంది. పరిశ్రమలో ప్రస్తుతం ఇది చర్చనీయాంశమైంది. అయితే దీనిని విశ్వనటుడు కమల్ హాసన్ తోసి పుచ్చారు. హీరోయిన్‌కి ఎటువంటి సమస్య లేకపోతే.. హీరోయిన్ తల్లి లేదా తండ్రికి ఎటువంటి సమస్య లేకపోతే, మీకు ఏంటి సమస్య? ఆమె (రష్మిక) వివాహం చేసుకుని ఒక కుమార్తెను కన్నప్పుడు, ఆమె పెద్ద స్టార్ అయినప్పుడు, మేము కూడా (కలిసి) పని చేస్తాము. మేము తప్పనిసరిగా ఆమె తల్లి అనుమతి పొందుతాము.. అని అన్నారు. 60లు 70లలో ఉన్న మన సూపర్‌స్టార్‌లను రెగ్యులర్‌గా అడిగే ప్రశ్న కమల్ హాసన్ కి ఎదురైంది. కమల్ హాసన్ ని చాలా కాలం క్రితమే జాతీయ మీడియా వయసు వ్యత్యాసం గురించి ప్రశ్నించింది. నిజానికి 50 ఏళ్లు అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్న నటులు దక్షిణాది సినిమాల్లో హీరోగా కొనసాగుతున్నారా? అని ప్రశ్నించగా, హాలీవుడ్ స్టార్ల వయసు గురించి ప్రస్థావించారు. క్లింట్ ఈస్ట్‌వుడ్, చార్లెస్ బ్రాన్సన్, క్యారీ గ్రాంట్, అమితాబ్ బచ్చన్ లను ఉదాహరణలుగా చూపించారు. నిజానికి దిలీప్ (కుమార్) సాబ్ తన 40ల మధ్యలో ఉన్నప్పుడు రామ్ ఔర్ శ్యామ్ పాత్రను పోషించారు. కాబట్టి మనం ప్రయాణించగలిగినంత వరకు వెళ్లాలి! అని కమల్ హాసన్ అన్నారు. నేను చేయగలిగేది 50లలో ఉన్నప్పుడు కాలేజ్ విద్యార్థి పాత్రను పోషించనని అన్నారు. ఒక్క అడుగు దూరంలో నాని! సగం వయసున్న హీరోయిన్లతో ప్రేమలో పడితే ఎలా? అని ప్రశ్నించగా, నిజ జీవితంలోను నేను ఇలా చేయగలను. అది అంత కష్టం కాదు. కళ జీవితాన్ని అనుకరిస్తుంటే అది చాలా సాధ్యమే. ఒనాసిస్ (నటుడు) తన వయసులో సగం ఉన్న అమ్మాయిని వివాహం చేసుకోలేదా? అని ప్రశ్నించారు. తనకు 60 వచ్చినా తన పాత్రలు వయసుకు తగ్గట్టే తీర్చిదిద్దారని తెలిపారు. చాలా చిన్నవాడిగా నటించడం లేదని, చిన్న వయసు నటీమణులతో నటించడానికి అభ్యంతరం లేదని అన్నారు.



ఎద సోకులతో కాక పుట్టిస్తున్న కేతిక

Printed, Published and Owned by SIGIDI AMRUTH.D.NO: 184C. OLD HOUSING BOARD COLONY -504309,
ADILABAD DISTRICT, TELANGANA. CELL : 9849973404. E-Mail- singidiamruth404@gmail.com